కూలి రూ.700 చెల్లించాలి

కలెక్టరేట్, మార్చి 30: ఉపాధి హామీ కూలీలకు కనీస వేతన చట్టం అమలు చేస్తూ, రోజుకు రూ.700 చొప్పున కూలి అందజేయాలని ఉపాధి హామీ కూలీల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గౌరవేని రాజయ్య డిమాండ్ చేశారు. నగరంలోని భగత్‌నగర్‌లో గల సంఘం జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం పెంచిన కూలి ఏమాత్రం సరిపోదని, ఇతర రాష్ట్రాల్లో తన ఇష్టానుసారంగా పెంచి, ఇక్కడ మాత్రం కేవలం రూ.28 పెంచడం సరికాదన్నారు. ఎలాంటి కొలతలు, నిబంధనలు లేకుండా దినసరి వేతనం ఇవ్వాలన్నారు. సమావేశంలో ఉపాధి హామీ కూలీల సంక్షేమ సంఘం ప్రతినిధులు రంగు రమేశ్, జాడి భార్గవ్‌కుమార్, నీరటి రఘుపతి, వంగ రాములు, తదితరులు పాల్గొన్నారు.

సీట్లు కేటాయించాలి

తెలంగాణచౌక్, మార్చి 30: పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీలు మాదిగలకు రెండు సీట్లు కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్ డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్ భవనంలో శనివారం సంఘం జిల్లా అధ్యక్షుడు సారంగం ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని వాగ్దానం చేసిన బీజేపీ ఎందుకు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మధు, రవికుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపీకి వినతి

హుజూరాబాద్‌టౌన్, మార్చి 30: ఎస్సీ ఉపకులాల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు మద్దతు ఇవ్వాలని ఎంపీ బండి సంజయ్‌ని జిల్లా ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సిరిపాటి వేణు, నాయకులు శనివారం కరీంనగర్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, పరమేశ్వర్, చింతల అంజి, తూర్పాటి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే అభివృద్ధి

తెలంగాణచౌక్, మార్చి 30: భట్రాజ్ కులస్తుల ఐకమత్యంతోనే సంఘం అభివృద్ధి చెందుతుందని భట్రాజ్ సంఘం జిల్లా నాయకుడు మాధవరావు పేర్కొన్నారు. నగరంలోని సంఘ భవనంలో శనివారం నిర్వహించిన వివాహ పరిచయ వేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భట్రాజ్ కులస్తులంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సంఘం అభివృద్ధికి సభ్యులంతా సహకరించాలని కోరారు. సమావేశంలో భట్రాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పవనసుతరాజు, బాపురాజు, రఘునందన్‌రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి భూపతి రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి
- పార్టీ శ్రేణులతో కలిసి ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం

ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి, మార్చి 30: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని చొప్పదండి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి భూపతి రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని శివకేశవాలయంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ భారీ మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణంలో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి, రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపీ బండి సంజయ్ ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, కౌన్సిలర్లు మాడూరు శ్రీనివాస్, కొత్తూరు మహేశ్, నాయకులు నలుమాచు రామకృష్ణ, మల్లేశం, కొత్తూరు నరేశ్, దండె కృష్ణ, ఎండీ జహీర్, మల్లేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మే 3 నుంచి పోస్టల్ బ్యాలెట్ స్వీకరణ

- వయోవృద్ధులకు హోం ఓటింగ్
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

కలెక్టరేట్, మార్చి 30: పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా మే 3 నుంచి పోస్టల్ బ్యాలెట్ స్వీకరించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారులతో శనివారం సాయంత్రం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ, 85 ఏళ్లు పైబడిన వారికి హోం ఓటింగ్ నిర్వహించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. ఇందుకోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు తమ ప్రచారానికి ఖచ్చితంగా ఎంసీఎంసీ నుంచి అనుమతి పొందాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది పేరు, ఎంప్లాయ్ కోడ్, హోదా, మొబైల్ నంబర్, అసెంబ్లీ సెగ్మెంట్ వివరాలు ఓటరు జాబితాలో పొందుపర్చాలన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ పోస్టల్ బ్యాలెట్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్లమెంటు సెగ్మెంట్ కేంద్రంలో మే 3న, అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మే 4 నుంచి 8 వరకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ స్వీకరించాలని పేర్కొన్నారు. అత్యవసర సేవల్లో పాల్గొనే సిబ్బందికి కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. 85 ఏళ్లకు పైబడి పూర్తిగా నడవలేని సీనియర్ సిటీజన్లు, నడవలేని దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఏప్రిల్ 23లోగా ఫాం 12డీ ద్వారా దరఖాస్తు చేసుకుంటే హోం ఓటింగ్ అవకాశం కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. వీరిని ఏప్రిల్ 25 వరకు ఎంపిక చేసి, ఓటు కోసం ఇంటికి వచ్చే సమాచారాన్ని ఏఆర్‌వోలు అందిస్తారని తెలిపారు. మే 3 నుంచి 6 వరకు మొదటి విడుత, మే 8న రెండో విడుత ఇంటి వద్ద పోలింగ్ పూర్తి చేయనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఆర్వో పవన్‌కుమార్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవో మహేశ్వర్, కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్, డీఐవో శివరాములు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ మధుసూదన్ రెడ్డి

నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఘనంగా ఉత్సవ్-2024

తిమ్మాపూర్ రూరల్, మార్చి 30: మండల కేంద్రంలోని జ్యోతిష్మతి అటానమస్ కళాశాల వార్షికోత్సవం శనివారం 'ఉత్సవ్- 2024' పేరిట ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిఫెన్స్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ గౌట్ ఆఫ్ ఇండియా, మాజీ డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, వరంగల్ చీఫ్ ఇన్వెస్టిగేటర్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీసీ అకాడమీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సీఎస్సీ విభాగం ప్రొఫెసర్ ఆర్‌బీవీ సుబ్రహ్మణ్యం హాజరై కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావుతో కలిసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ జువ్వాడి సుమిత్ సాయి, ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ రావు, అకాడమీ ఆడిట్ డీన్ డాక్టర్ పీకే వైశాలి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సంపత్ రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ప్రసాద రావు

నృత్యం చేస్తున్న విద్యార్థులు

పారమితలో అలరించిన 'ఆనంద'

కమాన్‌చౌరస్తా, మార్చి 30: జిల్లా కేంద్రంలోని మంకమ్మతోటలో గల పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో శనివారం 'ఆనంద' పేరిట వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వీయూఎం ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు కవితాప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, రితేష్ మెహత, శ్రీకర్, శర్మిష్ఠ, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముగిసిన టెన్త్ ఎగ్జామ్స్

హుజూరాబాద్‌టౌన్/చిగురుమామిడి, మార్చి 30: హుజూరాబాద్ పట్టణంతోపాటు మండలంలోని చెల్పూర్, చిగురుమామిడి మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాధికారులు కేతిరి వెంకటనర్సింహరెడ్డి, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు సంతోషంగా ఇండ్లకు వెళ్లారు.

హుజూరాబాద్‌టౌన్: పరీక్ష రాసి సంతోషంగా బయటకు వస్తున్న విద్యార్థులు

నియామకం

తెలంగాణచౌక్, మార్చి 30: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ రూరల్ మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్‌ను నియమించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ కుమారస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా, తనపై నమ్మకంతో కరీంనగర్ రూరల్ మండలాధ్యక్షుడిగా నియమించిన సంఘం చైర్మన్ కుమారస్వామితో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

తాగునీటి సమస్యలను గుర్తించాలి

శంకరపట్నం, మార్చి 30: మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఉంటే గుర్తించి ప్రతిపాదనలు పంపాలని మండల ప్రత్యేకాధికారి కే దేవేందర్‌రావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం తాగునీటి సమస్యపై ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి కే దేవేందర్‌రావు మాట్లాడుతూ, తాగునీటి సమస్యలు గుర్తిస్తే ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. కాగా, ఈనెల 31న మండల ప్రత్యేకాధికారి దేవేందర్‌రావు ఉద్యోగ విరమణ ఉండగా ఆయనను తహసీల్దార్ అనుపమ శాలువాతో సత్కరించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మొగిలి, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బంది నిరసన

శంకరపట్నం, మార్చి 30: పంచాయతీ గుమస్తా ఆత్మహత్యాయత్నానికి కారకుడైన ఖమ్మం జిల్లా కొనిజెర్ల మండలం అంజనాపురం పంచాయతీ కార్యదర్శిని ప్రభుత్వం సస్పెండ్ చేయాలని మండల మల్టీపర్పస్ సిబ్బంది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అన్ని జీపీల ఎదుట సిబ్బంది సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుమస్తా ప్రసాద్‌కు ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే, గ్రామ పంచాయతీ సిబ్బంది పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో సీఐటీయూ మండలాధ్యక్షుడు సారయ్య, సిబ్బంది ఐలయ్య, అంజి, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగట్టు గ్రామ పంచాయతీ ఎదుట నిరసన తెలుపుతున్న సిబ్బంది

కేంద్ర బలగాల కవాతు

వీణవంక, మార్చి 30: మండలంలోని వల్భాపూర్ గ్రామంలో శనివారం ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. సుమారు 100 మంది సీఐఆర్ఎఫ్ బలగాలు, స్థానిక పోలీసులు గ్రామంలోని వీధుల గుండా కవాతు నిర్వహించి, రానున్న లోక్‌సభ ఎన్నికలపై అవగాహన కల్పించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో జమ్మికుంట సీఐ రవి మాట్లాడుతూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేంద్ర బలగాలు, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కవాతు చేస్తున్న కేంద్ర బలగాలు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Experienced Supervisors Needed.
1 year of Waterproofing Experience Required. Contact: Jaya Bharathi Constructions at 8790508663.
NT-10287-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

వీణవంక, మార్చి 30: మండలంలోని గంగారం గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ నిర్మాణానికి శ్రీరామ బయోసీడ్ వారు విరాళం అందజేశారు. శ్రీరామ బయోసీడ్ క్రాఫ్ మేనేజర్ గోపాల కృష్ణ ఆధ్వర్యంలో సీడ్ ఆర్గనైజర్ ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి రూ.3 లక్షలు శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కాసం వీరారెడ్డి, మాజీ సర్పంచులు పింగిలి కోమాల్‌రెడ్డి, పుల్లూరి కుమార్, మాజీ ఉపసర్పంచ్ బైరెడ్డి సాయిరెడ్డి, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నీటి శుద్ధి యంత్రం అందజేత

నీటి శుద్ధి యంత్రం అందజేస్తున్న ప్రభాత్ అగ్రి బయో లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి రమేశ్

హుజూరాబాద్‌టౌన్, మార్చి 30: చెల్పూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభాత్ అగ్రి బయో లిమిటెడ్ (సీడ్స్) కంపెనీ వారు నీటిశుద్ధి యంత్రం అందజేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మహేందర్‌గౌడ్, వైద్యురాలు మౌనిక, దవాఖాన సిబ్బంది, ప్రభాత్ అగ్రి బయో కంపెనీ ప్రతినిధులు పోలోజు రమేశ్, ఎస్‌వో మైపాల్, ఎల్ వెంకటేశ్, అనిల్ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్‌ఐలకు సత్కారం

ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్‌ఐలతో సీపీ అభిషేక్ మొహంతి, అధికారులు

రాంనగర్, మార్చి 30: కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఏఎస్‌ఐలు మహ్మద్ నూరుద్దీన్ స్పెషల్ బ్రాంచ్ (41), మహ్మద్ బషీరుద్దీన్ మానకొండూర్ పోలీస్ స్టేషన్ (40), సయ్యద్ మొయినుద్దీన్ ఆర్మ్డ్ రిజర్వు విభాగం (40), పీ చంద్రారెడ్డి హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ (41) శనివారం ఉద్యోగ విరమణ పొందారు. స్థానిక కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం ఏఎస్‌లను సీపీ అభిషేక్ మొహంతి సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ముని రామయ్య, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి (వెల్ఫేర్), సురేశ్ (అడ్మిన్), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఐ సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన

రాంనగర్, మార్చి 30: కేంద్ర ప్రభుత్వం రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ ఆదాయ పన్ను విభాగం నుంచి నోటీసులు పంపడాన్ని ఖండిస్తూ శనివారం జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్‌లో పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

కొత్తపల్లి, మార్చి 30: స్థానిక మెహర్‌నగర్‌లోని వింధ్యావాలీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిహారిక, అన్వికశ్రీ హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వతీ పరిషత్ భవనంలో నిర్వహించిన కూచిపూడి పోటీల్లో ప్రతిభ చూపి పురస్కారాలు అందుకున్నారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు, వైస్ చైర్మన్ పృథ్వీరావు, ప్రిన్సిపాల్ ప్రశాంత్ అభినందించారు.

ఎన్నికలపై అవగాహన

శంకరపట్నం, మార్చి 30: కొత్తగట్టు జీపీ ఆవరణలో రానున్న పార్లమెంట్ ఎన్నికలపై శనివారం గ్రామస్తులకు కేశవపట్నం ఎస్ఐ లక్ష్మారెడ్డితో కలిసి పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ రూరల్ సీఐ వెంకట్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాధికారికి వినతి

డీఈవోకు వినతి పత్రం అందజేస్తున్న జీటీఏ బాధ్యులు

కమాన్‌చౌరస్తా, మార్చి 30: ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(జీటీఏ) బాధ్యులు శనివారం జిల్లా విద్యాధికారి సీహెచ్ జనార్దన్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. పభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కే జాన్ సుధాకర్, కార్యదర్శి ఎం చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సంజయ్‌కు నేతల పరామర్శ

జగిత్యాల, మార్చి 30: జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ తండ్రి హనుమంత రావు మరణించగా ఆయన కుటుంబాన్ని శనివారం పలువురు ముఖ్యులు పరామర్శించారు. బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వి నోద్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సుద్దాల దేవయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, తదితరులు సంజయ్‌ను ఓదార్చారు.

ప్రభుత్వ విప్‌కు సన్మానం

ఇబ్రహీంపట్నం, మార్చి 30 : ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆర్ఎంపీ, పీఎంపీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పెంట లింబాద్రి శనివారం పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సయ్యద్ అఖిల్‌కు నివాళి

రాంనగర్, మార్చి 30: కాంగ్రెస్ మైనార్టీ సెల్ పట్టణాధ్యక్షుడు సయ్యద్ అఖిల్ శనివారం గుండెపోటుతో మృతిచెందారు. కాగా, అఖిల్ పార్థివ దేహాన్ని కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సందర్శించి, నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బీఎస్ఎన్ఎల్ నుంచి ఆస్తి పన్ను వసూలు

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు చెక్కు అందజేస్తున్న బీఎస్ఎన్ఎల్ అధికారులు

కార్పొరేషన్, మార్చి 30: కరీంనగర్ నగర పాలక సంస్థకు బీఎస్ఎన్ఎల్ సంస్థ నుంచి రావాల్సిన ఆస్తి పన్నును శనివారం వసూలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వడ్డీ రాయితీ పోనూ రూ. 65 లక్షల విలువైన చెక్కును మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు బీఎస్ఎన్ఎల్ అధికారులు అందజేశారు.

సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

మల్లాపూర్, మార్చి 30: విద్యార్థులు చదువుతో పాటు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ సైకాలజిస్ట్ తిరునగరి శ్రీహరి సూచించారు. శనివారం మల్లాపూర్‌లోని కేఎంఆర్ గార్డెన్స్‌లో శ్రీ సరస్వతి విద్యాలయాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల తల్లితండ్రుల సమావేశానికి హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు చదువు విషయంలో పిల్లలను ఒత్తిడికి గురిచేయవద్దని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు, విలువలు, సమాజం, కుటుంబం, వ్యవస్థలపై సంపూర్ణ అవగాహన అవసరమని తెలిపారు. అనంతరం తల్లితండ్రులకు పాదపూజ, సాంస్కృతిక నృత్యాలు, ఆట, పాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తోట రవీందర్, కరస్పాండెంట్ సిరిపురం రవీందర్, పాఠశాల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు

తెలంగాణచౌక్, మార్చి 30: కరీంనగర్ డిపో-1లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు శనివారం డీఎం మల్లేశం ప్రగతి చక్ర పురస్కారాలను ప్రదానం చేశారు. గత ఫిబ్రవరిలో అత్యధిక ఆదాయం తెచ్చిన ఏడుగురు కండక్టర్లు, ముగ్గురు డ్రైవర్ల టీం, అత్యధిక కేఎంపీఎల్ సాధించిన ఐదుగురు డ్రైవర్లు, ఉత్తమ సేవలందించిన ఇద్దరు మెకానిక్‌లను డీఎం మల్లేశం శాలువాలతో సత్కరించి, ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ, సంస్థ ఆర్థికాభివృద్ధికి ప్రతి ఉద్యోగి అంకిత భావంతో పని చేయాలని సూచించారు. ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో డిపో సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ మృతి

రామకృష్ణ (ఫైల్)

సైదాపూర్, మార్చి 30: మండలంలోని గొడిశాల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ నెల్లి రామకృష్ణ(27) మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నెల్లి తిరుపతి కుమారుడు రామకృష్ణ సుమారు ఐదేళ్ల క్రితం ఆర్మీలో చేరి విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం పంజాబ్‌లోని ఇండోపాక్ సరిహద్దుల్లో పని చేస్తున్నాడు. శనివారం తెల్లవారుజామున మృతిచెందినట్లు ఆర్మీ అధికారులు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. కాగా, రామకృష్ణ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. రామకృష్ణ మృతి పట్ల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

దివ్యాంగుడి సాహసం

- కొత్తగట్టులో బావిలో దూకిన వృద్ధురాలిని కాపాడిన ధైర్యశాలి



మల్లమ్మ

శంకరపట్నం, మార్చి 30: కాళ్లు సరిగ్గా పని చేయని స్థితిలో ఉన్న ఓ వ్యక్తి ధైర్య సాహసాలతో ఓ వృద్ధురాలి ప్రాణం నిలిచింది. శంకరపట్నం మండలం కొత్తగట్టులో జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కొత్తగట్టు గ్రామానికి చెందిన గడ్డం మల్లమ్మ అనే వృద్ధురాలు శనివారం గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. సమీపంలో పొలం పనులు చేస్తున్న దివ్యాంగుడు బండారి రవీందర్ గమనించి వెంటనే వచ్చి బావిలోకి దూకాడు. కరెంట్ మోటర్ బెల్ట్ సాయంతో వృద్ధురాలు నీటిలో మునగకుండా చాలా సమయం పాటు ఒడిసి పట్టుకున్నాడు. తర్వాత దివ్యాంగుడు బావిలో నుంచి అరవడంతో సమీపంలో ఉన్న కొందరు అక్కడికి చేరుకున్నారు. వారి సమాచారంతో అక్కడకు చేరుకున్న గ్రామస్తులు తాళ్ల సహాయంతో వృద్ధురాలిని బయటకు తీశారు. అనంతరం చికిత్స కోసం 108 అంబులెన్సులో హుజూరాబాద్ దవాఖానకు తరలించారు. కాగా, వృద్ధురాలి మానసిక స్థితి సరిగ్గా లేకనే బావిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసుకుందని కుటుంబ సభ్యులు తెలిపారు. కాళ్లు సరిగ్గా పని చేయని స్థితిలో ఉన్నా అత్యంత ధైర్య సాహసాలతో వృద్ధురాలిని కాపాడిన రవీందర్‌ను గ్రామస్తులు ప్రశంసలతో ముంచెత్తారు.

వృద్ధురాలిని కాపాడిన దివ్యాంగుడు రవీందర్

గంజాయి పట్టివేత

హుజూరాబాద్‌టౌన్, మార్చి 30: పట్టణంలోని ఆర్టీసీ డిపో క్రాస్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఓ బాలుడి వద్ద శనివారం సాయంత్రం పోలీసులు తనిఖీ చేయగా కిలో 72 గ్రాముల ఎండు గంజాయి దొరికినట్లు సీఐ బొల్లం రమేశ్ తెలిపారు. బాలుడిని బంధువుల సమక్షంలో విచారించి, కరీంనగర్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎదుట హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.